


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12  సంచిక : 95  పేజీలు :8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : విశాఖపట్నం  గురువారం 11 డిసెంబర్ 2025  వెల : 1/-రూ ॥

VOLUME :12  ISSUE :95  PAGES :8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : VISAKHAPATNAM  THU 11 DECEMBER 2025  PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

### 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు..

## రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన
- పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు.

వివరాలు 2లో..

### ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష...

# సేకరణ పెరగడంపై సంతృప్తి

- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- గత ఏడాదితో పోలిస్తే 32 శాతం పెరిగిన ధాన్యం సేకరణ
- ఇప్పటివరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు రూ.4085 కోట్ల చెల్లింపులు
- ఈ ఏడాది 50.75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32 శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది మొత్తం 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావే శంలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నా దెండ్ల మనోహర్ తో పాటు వ్యవసాయ, పౌరసం ఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

### జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

- పరకామణి చోరీ చిన్నదన్న జగన్ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ ఫైర్
- వైసీపీ హయాంలో తిరుమలలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ
- హిందువులు మెజారిటీ వర్గం అనడం ఒక భ్రమ అని పవన్ వ్యాఖ్య
- అన్ని మతాలకూ చట్టం సమానంగా వర్తించాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..

### మోదీ, రాహుల్ గాంధీ మధ్య

# 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా



**పెన్ పవర్ డెస్క్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల

వివరాలు 2లో..

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స
- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని

వివరాలు 2లో..

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!


### రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



**పెన్ పవర్ డెస్క్:** లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా

వివరాలు 2లో..



## మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- ప్రజలు మెచ్చేలా పాలన సాగాలని అధికారులకు సీఎం ఆదేశం
- అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించాలని సూచన
- ప్రజలపై భారం వేయం, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ నిర్వాకంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ఆవేదన
- రాష్ట్రంలోకి గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు వస్తున్నాయని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

### తిరుమల పరకామణి చోరీ కేసులో

## హైకోర్టు కీలక ఆదేశాలు

- కేసు దర్యాప్తునకు సీఐడీ, ఏసీబీకి గ్రీన్ సిగ్నల్
- నిందితుడి ఆస్తులు, లోక్ అదాలత్ రాజీపై విచారణకు ఆదేశం
- అప్పటి టీటీడీ అధికారి పోస్టుమార్టం నివేదిక సమర్పించాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛని స్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది.

వివరాలు 2లో..

## అమరావతిలో మరో కదలిక..

### రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్



- అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు కదలిక
- వడ్డమాను గ్రామంలో భూములిచ్చేందుకు రైతుల అంగీకారం
- మంత్రికి పాసుపుస్తకాల అందజేత

**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు తుళ్లూరు

వివరాలు 2లో..

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్



- విజయవాడలో పర్యటించిన జగన్
- అనారోగ్యంతో బాధపడుతున్న జమలపూర్ణమ్మ
- పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జగన్

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బుధవారం విజయవా డలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పార్టీ సీనియర్ మహిళా నేత, ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ తిప్పరమల్లి

వివరాలు 2లో..

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు..

## ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు, మీకేనంటూ పిలుపు

- బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు
- 'మీ డబ్బు మీ హక్కు' పేరుతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం
- రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మీ డబ్బును సులభంగా తెలుసుకునే అవకాశం
- క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమన్న ప్రధాని




**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

# మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందించేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానంగా వర్తిస్తుందని ఉద్ఘాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు. ఇటీవల పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ వస్త్రాలు సరఫరా చేసిన కుంభకోణం వెలుగులోకి వచ్చిందని గుర్తుచేశారు. తిరుమలలో జరిగిన అన్ని అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు.

ఈ సందర్భంగా హిందూ సమాజంపై జరుగుతున్న వివక్ష గురించి ఆయన ప్రస్తావించారు. "హిందువులు మెజారిటీ అనడం ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా హిందువులు విడిపోయి ఉన్నారు" అని పవన్ వ్యాఖ్యానించారు. హిందూత్వంపై విమర్శలు వస్తే సెక్యులరిజం అంటారని, అదే ఇతర మతాలపై వ్యాఖ్యలు చేస్తే ఆయా మతాల వారంతా ఏకమవుతారని అన్నారు.

తమిళనాడులో ఓ న్యాయమూర్తి హిందూ సమాజ హక్కులను కాపాడేలా తీర్పు ఇస్తే, డీఎంకే ప్రభుత్వం ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడాన్ని పవన్ తప్పుబట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, అన్ని ఆలయాలను దాని పరిధిలోకి తీసుకురావాలని ఆయన తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

## ఎడిటర్ వ్యూ

# కేంద్రం నుంచి గట్టిగా లాగేస్తున్న చంద్రబాబు.. ఇదే సీఎం స్పెషల్!

కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన నిధులలో సగభాగం కేంద్రం నుంచి తీసుకువస్తూ సీఎం చంద్రబాబు సమర్థంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సొంతంగా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెచ్చించలేని పరిస్థితుల్లో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసి గరిష్టంగా లబ్ధి పొందుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని, కానీ సీఎం చంద్రబాబు తన అనుభవంతో పలు కేంద్ర పథకాలను రాష్ట్రంలో విరివిగా అమలు చేసి అభివృద్ధితోపాటు నిధుల కొరతను అధిగమిస్తున్నారని అంటున్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోలేకపోయిందని విమర్శలు ఎదుర్కొంది. అదే సమయంలో కేంద్ర నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపించాయి. దీంతో పలు కేంద్ర పథకాలకు నిధుల విడుదలను కేంద్రం నిలిపేసింది. ప్రధానంగా పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఇతర అకౌంట్లకు మళ్లించడాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కేంద్రమే నేరుగా పంచాయతీల అకౌంట్లకు నిధులు జమ చేయడం ప్రారంభించిందని గుర్తు చేస్తున్నారు.

ఇలా పంచాయతీలే కాకుండా దాదాపు 130కి పైగా కేంద్ర పథకాలను వాడుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్ది కేంద్రం నుంచి భారీగా నిధులు తెచ్చుకోవాలని ఆయన అధికారులను పదేపదే అప్రమత్తం చేస్తున్నారు. ఫలితంగా ఇటీవల పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు వచ్చాయని అంటున్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు కేంద్రం సూచనలు చేసింది. గత ప్రభుత్వంలో ఈ శిక్షణను పట్టించుకోకపోవడంతో స్థానిక సంస్థలకు కేంద్రం నిధుల విడుదలను ఆపేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను అప్రమత్తం చేయడంతో వెంటనే శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టారు.

ఇలా 18 నెలల్లోనే 1.36 లక్షల మందికి శిక్షణ ఇవ్వడంతో రాష్ట్రం 24వ స్థానం నుంచి తొలిస్థానానికి ఎగబాకింది. దీంతో కేంద్రం నుంచి రాష్ట్రం వాటా నిధుల విడుదలకు మార్గం సుగమమైందని అంటున్నారు. అదేవిధంగా పూర్ణోదయ పథకాన్ని కూడా గత ప్రభుత్వం వాడుకోలేకపోయిందని అంటున్నారు. ప్రస్తుతం ఈ పథకంపై ఫోకస్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కేంద్రం నుంచి రూ.40 వేల కోట్ల నిధులు సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ నిధులతో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే సూచించారు.పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం సూచించారు. ఈ డబ్బు అంతా కేంద్రమే ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ లబ్ధి జరుగుతుందని అంటున్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలను సమర్థంగా వాడుకోలేకపోవడంతో అభివృద్ధిని విస్మరించిందనే అపవాదును మూటగట్టుకుందని విశ్లేషిస్తున్నారు. జల జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ ఇలా చాలా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి కేంద్రం నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారని అంటున్నారు.

# 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

### పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

### రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.

"జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేరు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.

### విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం

ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- మొదటి పేజి తరువాయి

'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది.బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు. దేశంలోని బ్యాంకుల్లో రూ. 78 వేల కోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ. 9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు.

గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ప్రజలకు వారి ప్రాంతీయ భాషల్లోనే అవగాహన కల్పిస్తున్నామని, సందేహాలను నివృత్తి చేస్తున్నామని

చెప్పారు.పాత బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో తమకు తెలియని డబ్బులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ప్రజలకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన 'ఉద్గమ్' పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

## అమరావతిలో మరో కదలిక.. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

మండలం వడ్డమాను గ్రామ రైతులు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అయితే, కౌలు ప్యాకేజీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి ఈరోజు వడ్డమాను గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు తమ అంగీకారాన్ని తెలుపుతూ, గుర్తుగా ముగ్గురు రైతులు తమ పాసు పుస్తకాలను మంత్రికి అందజేశారు.ఈ సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ, రాజధాని పరిధిలోని ఏడు గ్రామాల్లో ఇంకా 16,666 ఎకరాలకు పైగా భూమిని సమీకరించాల్సి ఉందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో రైతుల సలహాలు, సూచనలతోనే భూ సమీకరణ విధానాన్ని రూపొందించామని, ఇప్పుడు కూడా వారితో చర్చించి, వారి నిర్ణయాల ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులు, ఇతర కారణాల వల్ల రాజధాని పనుల్లో జాప్యం జరిగిందని అన్నారు.గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని రైతులు కోరగా, వాటిని వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజధానిలోని 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని, తొలి దశలో భాగంగా ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు జారీ చేశామని వివరించారు. రైతులు కోరిన విధంగా వడ్డమాను గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు.

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- మొదటి పేజి తరువాయి

తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ూ×=%)పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది.అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్

- మొదటి పేజి తరువాయి

జమలపూర్ణమ్మను ఆయన పరామర్శించారు.

నగరంలోని కేదారేశ్వరపేటలో ఉన్న జమలపూర్ణమ్మ నివాసానికి వెళ్లిన జగన్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని స్థానిక పార్టీ నాయకులను ఆదేశించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. తమ నేతను చూసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

- మొదటి పేజి తరువాయి

సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు.నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది.అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతంలో ఇలాంటి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు తెలపడం సాధారణమే అయినా, ఈసారి భేటీ సుదీర్ఘంగా జరగడమే చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్‌లో సీఐసీతో సహా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. కమిషన్‌లో దాదాపు 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు.

గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

# రింతాడ జిఏహెచ్ పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యలు

**సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల ఆవేదన**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 10:** గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ గ్రామంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల( జిఏ హెచ్)లో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రం అయ్యాయి. పాఠశాల వంటగది వద్ద కనీసం ఇంకుడు గుంట (సోక్‌పిట్) ఏర్పాటు చేయకపోవడంతో, అన్నం కడిగే నీరు, గంజి వంటి మురుగు నేరుగా గ్రామస్తులు తిరిగే ప్రధాన రోడ్డుపైకి వెళ్లిపోతోంది. దీనివల్ల అక్రమ మురుగు ప్రవాహం, ఘాటైన దుర్వాసన ప్రజలను వేధిస్తోంది. పాఠశాల విద్యార్థులు కూడా ఇదే మార్గం పక్కన భోజనం చేసే పరిస్థితి నెలకొంది. ఈ మురుగులో పెరుగుతున్న ఈగలు, దోమలు భోజనంపై పడుతున్నాయని, దీని వల్ల పిల్లలకు వాంతులు, విరోచనాలు వచ్చే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామస్తులు, తల్లిదండ్రులు పలుమార్లు ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి విన్నవించినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## పేదల గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయండి

**కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 10 :** జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తి చేసి నిర్ణీత లక్ష్యాలను చేరుకోవా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం హౌసింగ్ అధికారుల తో, స్పెషల్ అధికారులతో, జోనల్ కమిషనర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లాలో గృహ నిర్మాణం వివిధ దశల్లో కొనసాగు తున్న నేపథ్యంలో, మార్చి 2026 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టంగా చెప్పారు. ఈ క్రమంలో రోజుకు కనీసం 200 ఇళ్ల చొప్పున పనులను పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

మార్చి 2026 లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయని లబ్ధిదారుల ఇంటి పట్టా, స్థల పట్టా కూడా రద్దు చేయబడే అవకాశం ఉందని వారికి ముందుగానే తెలియజేయాలని అధికారులకు సూచించారు. అదనపు ఆర్థిక సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణ వేగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి సమస్య లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్లు పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి సచివాలయంలో జియో–ట్యాగింగ్ పనులను త్వరగా పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన అధికారులపై తగిన చర్యలు తీసుకొనబడతా యని ఆయన హెచ్చరించారు.సమీక్షలో హౌసిం గ్ పీడీ సత్తిబాబు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జోనల్ కమిషనర్లు, హౌసింగ్ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లపూడి గోదాం తీరు వేరయా?

- గోదాం ఇంచార్జ్ ఎవరు
- ఔట్సోర్సింగ్ ఉద్యోగి అన్ని విధులు తానై నిర్వహిస్తున్న వైనం
- ఉద్యోగి ఆదాయం ఎంత జీతభత్యాలు ఎంత?
- నాయకుల అండదండలు ఉన్నాయి నాకేమిటి అనే ధీమా



**విశాఖపట్నం (ఎడిటర్): పెన్ పవర్, డిసెంబర్ 10:** పౌరసరఫరాల శాఖలో ప్రక్షాళన జరుగుతుందో లేదో కానీ,
అడుగడుగునా అవినీతి, లంచగొండితనం రాజ్యమేలుతుంది
విశాఖ జిల్లాలో అన్ని గోదాములది ఒక దారి వడ్లపూడి గోదాంది. మరో దారి, తీరు కూడా వేరు

వడ్లపూడి గొదాంలో ఇంచార్జ్ ఉన్నారా లేరా ఎవరికో తెలియదు. కనీసం పేరు కూడా తెలియదంటే డీలర్లు ఎంత అమాయకులో చెప్పకనే చెప్పవచ్చు.

అవుట్సోర్సింగ్ విభాగం ఉద్యోగి కర్త ,కర్మ, క్రియ అన్ని తానై వ్యవహరిస్తున్న తీరు డీలర్లు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

డీలర్లు అంటే ఈయనకి చిన్న చూపు నాయకుల మాట వేదం అడుగులకు మడుగులు ఒత్తుతు ప్రియా శిష్యుడుగా విధులు నిర్వహిస్తూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్నాడని పలువురు డీలర్లు ఆరోపిస్తున్నారు.

గోడౌన్ ఇంచార్జ్ గొడౌవనుపై పట్టు సాధించలేకపోవడంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రెండు చేతుల అక్రమ సంపాదనకు అలవాటు పడి యదేచ్ఛగా చెలరేగిపోతున్న వైనంతో డీలర్లు విసిగిపోతున్నారు. గోడౌన్ నుండి సరుకులు రేషన్ డిపోకు చేరే సమయంలో తూకంలో భారీగా వ్యత్యాసాలు వస్తున్నాయని డీలర్లు గగ్గోలు పెడుతున్న నాయకుల లోపాయి కార్యకారి ఒప్పందాల వల్ల మరుగును పడిపోతున్న పలువురు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కోసమేరుపు మొన్న ఇచ్చిన రాగుల విషయంలో కూడా తన చేతివాటం చూపించి దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో అన్న తీరాన వ్యవహరిస్తున్న ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి తీరును పలువురు తప్పు పడుతున్నారు. గోడౌన్ ఇంచార్జ్ పూర్తిగా బాధ్యతలను ఇతనికి అప్పజెప్పడంతో తను చెప్పేదే వేదం తన మాటే శాసనం తనకు ఎదురు లేదు అన్నట్టుగా వ్యవహరిస్తూ నాలుగు రాళు వెనకేసుకుంటున్నాడు .తూకంలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని పలువురు డీలర్లు తమ ఆక్రందన అరణ్య రోదనగానే మిగులుతుంది పట్టించుకునే నాథుడు లేడు .

నాయకులకు మొరపెట్టుకున్న తూతూ మంత్రముగా మాట్లాడుతూ వ్యవహారాన్ని పక్కన పెట్టేస్తూ తమపని తాముచూసుకుంటున్నారు.కచ్చితంగా తూకంతో వినియోగదారులకు అవ్వాలని డీలర్లకు ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చినప్పుడు గోడౌన్ నుండి కూడా అదే కచ్చితంగా తూకం డీలర్లకు ఇవ్వాలనే ధ్యాస లేకపోతే ఎలా అని పలువురు చిన్న డీలర్లు వాపోతున్నారు. అలాట్మెంట్లో కేటాయింపుల్లో సరుకులు భారీవ్యత్యాసాలు వ్యత్యాసం అధికంగా ఉంటుందని ,ఒక్కొక్క డీలర్కు 20 నుండి టన్నులు 22 టన్నులు లో ఉంటే చిన్న డీలర్లకు 8 టన్నుల నుంచి 10 టన్నులో వరకుఉంటుంది ..ఆదాయంలో భారీ వ్యత్యాసం ఉండడంతో చిన్న డీలర్లు గగోలు పెడుతున్నారు ఖర్చులు ఇతరత్రా వ్యవహారాలు పెద్ద డీలర్లకు చిన్న డీలర్లకు సరి సమానంగా ఉండడంతో తాము ఆర్థికంగా చితికి పోతున్నామని అలాట్మెంట్లో సరుకులు అందరికీ ఒకే విధంగా సరిచేసిన యెడల డీలర్ వ్యవస్థను కాస్త అయినా మేలు చేసిన వారవుతారని ఆశిస్తున్నారు. తామకు రావలసిన కమిషన్లో గత ఆరు నెలల నుంచి బకాయిలు ప్రభుత్వం వద్ద చిక్కుకుపోవడంతో ఆర్థికంగా చితికిపోయి అప్పుల పాలు అయిపోతున్నామని బ్యాంకుల్లో రుణాలు తీసుకొని డిపోలు నడుపుతున్న తాము ను ఆదుకోవాలని తమ కమిషన్లో తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు. ఎక్స్ట్రా అలాట్మెంట్ అని 9వ తారీఖున ఇవ్వడంతో ఈ గొడవలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి పంట పండినట్లు అయింది తన అనుయాయాలకు , అనుచర గణానికి సరుకులను ఫోను చేసి మరి దగ్గరుండి పంపిస్తూ గొడౌనుకు వచ్చిన డీలర్లను పట్టించుకోకుండా వ్యవహరించిన తీరును డీలర్లు తప్పుపడుతున్నారు. ఇతను పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఏసేబు అధికారులు కూడా దృష్టి సారించాలని పలువురు డీలర్లు అధికారులకు కోరుతున్నారు.

## జిల్లాలో భూగర్భ నీటి వనరులను ఆధ్యాత్మికత ధోరణిలో కాపాడుకోవాలి.



- బోర్లను ఉపయోగించి సంవత్సరం పాటు పండించి పంటలకు భూగర్భజలాలను పెంచే విధంగా ఇంకుడ గుంతల ద్వారా జలాలను పెంచాలి.
- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 10:** మన పూర్వికులు ఆచరించిన ఆధ్యాత్మిక ధోరణి లో ప్రక ృతిని పూజించి, ఇంకుడు గుంతలు చెరువులు ఏర్పాటు చేసి కాపాడటం వల్ల భూగర్భజలాలను పెంపొందించి భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యాలయము విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో రైతులతో,ప్రజలతో చర్చాగోష్టి కార్యక్రమంలో అల్లూరు సీతారామరాజు జిల్లాలో భూగర్భ జలాల అభివ ృద్ధి,జల యాజమాన్య వనరుల మ్యాపింగ్ మరియు నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి కార్యక్రమం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదు, భూగర్భ జలాలు అధికంగా ఉన్ననూ భూగర్భ జలాలను వినియోగించుకోవడంలో వెనుకబడి పోతున్నామని, దానిని అధిగమించి జిల్లాలోని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు అందించే విధముగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ, ఆర్ బ్ల్యూఎస్, డ్వామా శాఖల సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు.

తూర్పు కనుమలు ప్రక ృతి రమణీయతతో అలారారుతున్నాయని ఉత్తరాంధ్రలో కొన్ని వేల, లక్షల ఎకరాలకు సాగునీరు ఉత్తరాంధ్రలో కొన్ని వందల గ్రామాలకు త్రాగునీరు అందిస్తున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లేని పక్షంలో ఆయా ప్రాంతాల్లో భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని 22 మండలాల్లో వర్షపాతం లోటు లేకున్నను నీటి నిల్వ, నీటి నాణ్యత, భవిష్యత్తులో ఎలా కాపాడుకోవాలని దానిపై జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రచిస్తుందన్నారు.

జిల్లాలో గోదావరి,ఏలేరు,
తాండవ శారద,గోస్థని మొదలగు నదులు ప్రవహిస్తున్నాయని వాటి ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెంచుతున్నామని దానితో పాటుగా జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు అందుబాటులో ఉన్నటువంటి నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా భూగర్భలో నైట్రేట్ , ఫ్లోరైడ్ నియంత్రణలోనే ఉన్నాయన్నారు. జిల్లాలో వర్షం పై ఆధారపడే పంటలు పండిస్తున్నామని సంవత్సరానికి ఒక పంట చేతికి వస్తుందని ఏడాదిలో రెండు మూడు పంటలు చేతికి వచ్చే విధముగా వ్యవసాయ బోర్లను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా భూగర్భ జల వనరులను సద్వినియోగం చేసుకునే వాళ్ళం ఎక్కువమంది రైతులు అవుతామని, భూగర్భ జలాలు కూడా పెరిగే దించవలసిన అవసరం ఉందన్నారు. నీటి వనరులు కింది భాగంలో ఆవాసాలు వ్యవసాయ భూములు పైన ఉండుట వలన నీటి ఎద్దడి ఏర్పడుతుందని దానిని అధిగమించుటకు నీటి ఊటలను కాపాడుకొని నిలువ చేసుకొని త్రాగునీటికి వ్యవసాయానికి ఉపయోగించుకోవాలన్నారు.

నీటి యజమాన్య సంస్థ ద్వారా జిల్లాలో నీటి నిల్వకు 254 చెక్ డ్యామ్ లను నిర్మించడం జరిగిందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కుంటలను, పంట కుంటలను తవ్వించడం జరుగుతుందని, నీటి ఊటలను, బుగ్గలను కాపాడుకోవాలన్నారు. ఎక్కువ వర్షపాతం నమోదు, బలమైన ప్రక ృతిని తయారు చేయడం, శక్తి వంతమైనటువంటి ప్రక ృతి వనరులను కాపాడుటకు మానవ నిర్మిత నిర్మాణాలను సంరక్షించడం అధిక భూగర్భ జలం లభించే విధముగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. మన పూర్వీకులు ఆచరించిన ప్రక ృతి ఆరాధన ద్వారా నీటి వనరుల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చాన్నారు. గ్రామ సభల తీర్మానాల ద్వారా నీటి వనరులను కాపాడాలన్నారు.కేంద్రీయ భూగర్భ జలమండలి దక్షిణ క్షేత్రం హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించడం ప్రజలతో చర్చ గోష్టి నిర్వహించడం తనకెంతో సంత ృప్తి నిచ్చిందన్నారు.

కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, హైదరాబాద్ ఎం. జ్యోతి కుమార్ వారు మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం లేని ఇటువంటి ప్రాంతంలో జీవించడం మీ అద ృష్టమని, సైంటిఫిక్ గా పుస్తక రూపంలో ఉన్నటువంటి సమాచారాన్ని ప్రాక్టికల్ గా దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్యక్రమాలు జరిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 8 శాతం భూగర్భ జలాలను వాడుతున్నారని అవకాశం మేరకే భూగర్భ జలాలను వినియోగించాలని లేనిపక్షంలో భూములు బీడుగా మారే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయానికి ఉపయోగించే బోర్లకు ఫ్లో మీటర్లను బిగించి మోతాదుకు మించి ఎంత వాడుతున్నారో పర్యవేక్షించాలన్నారు. అమెరికా ప్రతినిధి గోపాల్ వారు మాట్లాడుతూ నీటి నిల్వకు 20 వరకు పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ దామోదర్, శాస్త్రవేత్త, సిజిడబ్ల్యుబి, విశాఖపట్నం,ఆర్ నాగేశ్వరరావు డిప్యూటీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్ ఎమ్ ఐ సబ్ డివిజన్ పాడేరు, ఆర్ డబ్ల్యూఎస్, డ్వామా అధికారులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 90వ వార్డులో అభివృద్ధి శంఖారావాలు

**సీతారామరాజునగర్ పార్కులో ఓపెన్ జిమ్ నిర్మాణానికి శంకుస్థాపన**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ :** జీవీఎంసీ 90వ వార్డు అభివృద్ధిలో వేగం పెరిగింది. సీతారామరాజు నగర్ కోలనీ పార్కులో నెలకొన్న వివిధ సమస్యలను కోలనీ అసోసియేషన్ ప్రతినిధులు 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురావడంతో, ఆయన వాటిపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలకు శ్రీకారం చుట్టారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే గణబాబు సూచనలు, మార్గనిర్దేశకత్వంతో పార్క్ అభివృద్ధి కోసం సుమారు రూ.18లక్షల రూపాయల జీవీఎంసీ నిధులను మంజూరు చేయించగా, ఆ నిధులతో పార్కులో ఓపెన్ జిమ్ సహా వివిధ వినోద, వ్యాయామ సదుపాయాల ఏర్పాటుకు నేడు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. పార్క్ అభివృద్ధి కోసం వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యే గణబాబుకి, కార్పొరేటర్ రమణకి కోలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజునగర్ కోలనీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, కోశాధికారి రాము, కేఎస్ఎన్ రాజు, ప్రసాద్, గణపతిరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీను పట్నాయక్, పోతల సతీష్, సుబ్రహ్మణ్యం, మురళి, మడ్డి శ్రీనివాస్, యోగ సభ్యులు మరియు కోలనీ నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీవీఎంసీ 90వ వార్డులో సమస్యలకు ఆలస్యం లేదు, పరిష్కారమే ప్రాధాన్యమని కార్పొరేటర్ బొమ్మిడి రమణ కార్యక్రమంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కూడా తెలిపారు.

# సెల్ ఫోన్ ఎక్కువ మాట్లాడుతుందని భార్యను మందలించిన భర్త



**భర్త పై భార్య గొడ్డలి దాడి చికిత్స పొందుతూ భర్త మృతి**

**.చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 10 :** చింతపల్లి మండలం,లోతుగెడ్డ పంచాయితీ, మేడూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బుధవారం స్థానిక గ్రామస్తుల అందించిన వివరాల ప్రకారం మేడూరు గ్రామంలో కొర్ర రాజారావు తన భార్య ముగ్గురు పిల్లలతో నివాసం ఉంటున్నారు. రాజారావు కూలి పనులు చేసుకుని భార్య పిల్లలను ఇంట్లో ఉంచి సుఖంగా పెంచి పోషించుకుంటున్నాడు. అయితే భార్య మొబైల్ ఫోన్ తో ఎక్కువగా మాట్లాడటం గమనించిన భర్త రాజారావు చాలాసార్లు భార్యను ఫోన్ ఎక్కువగా మాట్లాడవద్దని హెచ్చరించాడు. 4, 5 సంవత్సరాల నుండి భార్యాభర్తల మధ్య అనుమానాస్పద తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్య సెల్ ఫోన్లు మాట్లాడుతుండగా గమనించిన రాజారావు సెల్ ఫోన్ ని లాక్కొని భార్యని తీవ్రంగా మందలించాడు. దీంతో సోమవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో భర్త పై నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రాజారావును గ్రామస్తులు పెద్దలు 108 కి ఫోన్ చేసి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, అటు నుంచి కేజీహెచ్ కు తరలించగా వైద్యం పొందుతూ రాజారావు మరణించినట్లు తెలిపారు. దీనిపై అన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గిరిజన ఉత్పత్తులపై ప్రాణాలిక రూపొందించాలి.

* ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే దేశవాలి పసుపు పంటకు మంచి గిరాకీ
* గిరిజన ఉత్పత్తులపై ఎఫ్ పి ఓస్ కు ప్రతి నెల వర్క్ షాప్ నిర్వహించాలి.
* పాడేరు డివిజన్ ఎఫ్ పి ఓస్ తో సమీక్షా - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 10 :**పాడేరు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో పండే పంటకు ప్రణాళిక రూపొందించాలని, గిరిజన ఉత్పత్తులలో పోషకాలతో పాటు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ ల తో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. ఏజెన్సీ గిరిజన ప్రాంతం అయినా అరకు కాఫీ పంటకు అంతర్జాతీయ స్థాయిలో పేరు ఉందని, అలాగే మిరియాలు, పసుపు పంటకు కూడా మంచి పేరుందని తెలిపారు. ప్రతినెల ఎఫ్ పి ఓస్ లకు ఆ య ప్రాంతంలో పండే పంటలపై శిక్షణలు డివిజనల్ వారీగా ఇచ్చే విధంగా చూడాలని, ఉత్పత్తులపై సరైన అవగాహన కల్పించి, ఆదర్శ రైతులకు వీలైనంత ఎక్కువ మంది గ్రూపులలో సభ్యులను చేర్చుకొని రైతులు పండించే పంటను ఎఫ్ పి ఓస్ లే కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల అమ్మడం వల్ల నష్టపోతున్నారన్నారు.

రైతుల పండించిన పంటలను దలారులకు ఇవ్వకుండా ఎఫ్ పి ఓస్ ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు ఉత్పత్తి ఎక్కువగా అవుతుందో వాటికి తగినట్లుగా రైతులకు వాటి ధరలపై తెలియజేయాలన్నారు. కాఫీ , మిరియాలు కు గ్రేడింగ్ ప్రాసెసింగ్ యూనిట్లో లాగే పసుపు ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని, ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించిన సబ్సిడీలు పై రైతులకు వివరించాలని తెలిపారు. రైతులకు కావలసిన పనిముట్లు ప్రోసెసింగ్ యూనిట్ల కు సంబంధించిన వాటిపై బ్యాంకు రుణాల ద్వారా రుణాలు అందే విధంగా చూడాలన్నారు. పసుపు గ్రేడింగ్, ప్రాసెసింగ్ చేసి విక్రయించినట్లయితే మంచి లాభాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఏఏ డివిజన్లో ఎన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయో వాటిపై సమగ్ర నివేదికను వాటిపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి కె బాల కర?, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి రాజేష్, సతీష్, పాడేరు డివిజనల్ ఎఫ్ పి ఓస్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ తీరుపై ప్రజా తిరుగుబాటు

* ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా సంతకాలు
* పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 10:** పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల నియోజకవర్గ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాడేరు నియోజకవర్గ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ,అరకు పార్లిమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ,మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి .భాగ్యలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి అరకు పాడేరు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక. సత్యారావు మరియు నియోజకవర్గంలో ఉన్నా వివిధ పదవుల్లో ఉన్నా నాయకులు సమక్షంలో సంతకాలు చేసిన పత్రాలను మీడియా ద్వారా చూపించే కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మీడియా సమావేశంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 15 ఏళ్లు సీఎం గా పరిపాలించి ఒక్క వైద్య కళాశాల తేలేదు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పేదలకు మెరుగైన వైద్యం నాణ్యమైన విద్యా అందుబాటులో ఉంచాలని 8,500 కోట్లకు పైగా 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి మంచి కార్యక్రమం చేపట్టారు, కానీ ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తుంది, ఈ ప్రైవేటీకరణకు నిరాకరిస్తూ స్వచ్ఛందంగా వివిధ సంఘాల నాయకులు,విద్యార్థులు, ప్రజలు, సంతకాలు చేశారని అన్నారు, ఈ నెల 15 వ తేదీన పాడేరు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నారు, కావున స్వఛరేదంగా పార్టీ ముఖ్య నాయకులు, విద్యార్థులకు భాగస్వాములు చేసుకుని కార్యకర్తలు అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు,రాష్ట్ర మరియు జిల్లా నియోజకవర్గాల వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం.

* విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ రోస్టర్ ఖాళీలకు శాఖల వారీగా సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి పంపి నోటిఫికేషన్లు విడుదల చేయాలి
* విభిన్న ప్రతిభావంతులు నైపుణ్యాలను పెంచుకొని సమాజంలో ఉన్న భృతి అవకాశాలను అందుపుచ్చుకోవాలి
* జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 10:** ఏ విషయంలోనైనా విభిన్న ప్రతిభావంతులు, దివ్యంగులను చిన్నచూపు చూడరాదని, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందరరేగా జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం పాడేరు కాఫీ హౌసింగ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు నిర్దేశించిన ఉద్యోగాలను

అన్ని డిపార్ట్మెంట్ నుండి వెరిఫికేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపి అనుమతులు పొంది పోస్టులు వారీగా నోటిఫికేషన్ విడుదల చేయవలసిందిగా ఆదేశించామన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా వారికి ప్రభుత్వం నుండి రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేయవలసిందిగా కోరారు. పెన్షన్ తీసుకున్న వారి సమాచారంతో పాటు జిల్లాలో మొత్తం దివ్యాంగులు వివరాలు సేకరించాలని అధికారులకు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందరరేగా నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందరరేగా దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులకు మెమొంటోస్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత, రెడ్ క్రాస్ ప్రతినిధులు జయ మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీరామ్ పడాల్, తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాల ప్రయత్నం భగ్నం!



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 10:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి గ్రామంలోని సర్వే నెంబర్ 87లో ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాల ప్రయత్నాన్ని అధికారులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలియగానే గ్రామ వీఆర్వోలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులు శిక్షార్హులు అని స్పష్టంగా తెలియజేస్తూ అక్కడే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ప్రభుత్వ భూములపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టే వారు, అలాంటి చర్యలకు ప్రోత్సాహం అందించే వారిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## బాల్యవివాహాలు చేసుకుంటే రెండు లక్షల జరిమానాతో పాటు రెండేళ్లు జైలు శిక్ష



* డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డాక్టర్ తాంగుల సద్దు.
* ముంచంగిపుట్టు సిడిపిఓ యు విమల కుమారి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబరు 10.**బాల్య వివాహాలు చేసుకుంటే రెండు లక్షల జరిమానాతో పాటు రెండేళ్లు జైలు శిక్ష విధించబడుతుందని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డాక్టర్ తాంగుల సద్దు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాల నిర్మూలనకై బుధవారం మండల ఐసిడిఎస్ సిడిపిఓ విమల కుమారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా అల్లూరి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సద్దు మీడియాతో మాట్లాడుతూ.. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చుటకు బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం 27 నవంబర్ 2025 నుంచి 8 మార్చి 2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాలు తరతరాలుగా ఒక ఆచారాలుగా వస్తున్నాయని, ఇవి సరైనవి కాదని, బాల్య వివాహం వల్ల చైల్డ్ ఎడ్యుకేషన్ దూరమవుతుందని న్యూట్రిషన్ లోపం వస్తుందని, ఒక్కొక్కసారి తల్లి, బిడ్డలు మరణించే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే హిమోగ్లోబిన్ తగ్గడమే కాకుండా ఆడ పిల్లలకు తొందరగా వ ృద్ధాప్యం దరి చేరుతుందన్నారు. మండల, జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు ఉన్నారని వారికి సమాచారం చేరవేసి బాల్య వివాహల నిర్మూలనకు క ృషి చేయాలని సూచించారు. తదనంతరం ముంచంగిపుట్టు ఐసిడిఎస్ సిడిపిఓ యు.విమల కుమారి మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బాల్యవివాహాలపై వచ్చే అనర్థాలు వాటి వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించమన్నారు. పోక్సోచట్టం గూర్చి, గుడ్ టచ్, బేడ్ టచ్ గూర్చి వివరించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఆర్ డబ్ల్యు కనక లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రాము, అంగన్వాడి సూపర్వైజర్లు కొండమ్మ, వరహాలమ్మ, వెలుగు ఏపీఎం కళావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే కే దొర, కోఆర్డినేటర్ సురేష్, మహిళా పోలీసులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ (13-12-2025) లో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారికి ప్రత్యేక న్యాయ పరిష్కార అవకాశం

* అల్లూరి సీతారామరాజు జిల్లా
* ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 10:**అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అమిత్ బర్దర్, ఐపీఎస్, ప్రజా ప్రసార వ్యవస్థల ద్వారా ఈ సందేశాన్ని జిల్లా ప్రజలకు తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దిశానిర్దేశాలను పాటిస్తూ, 2025, డిసెంబర్ 13న (శనివారం) నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ (ప్రజా అదాలత్) ద్వారా జిల్లాలో పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన చాలాన్లు/కేసులు ప్రత్యేకంగా పరిష్కరించబడతాయి.

ఈ లోక్ అదాలత్లో పాల్గొనడం ద్వారా, ట్రాఫిక్ చలాన్లు/కేసులు ఉన్న నెరసరిగా వ్యవహరించుకోవచ్చు మరియు వేగవంతమైన, సులభమైన న్యాయ పరిష్కారం పొందవచ్చు. ఈ ప్రత్యేక న్యాయ వ్యవస్థ ప్రజల సౌలభ్యం మరియు వాటి కేసుల త్వరిత పరిష్కారానికి ఉద్దేశించబడింది.

జిల్లా పోలీస్ ప్రజలందరినీ ఈ అమూల్యమైన అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆహ్వానిస్తుంది మరియు ఈ లోక్ అదాలత్లో భాగస్వామ్యం ద్వారా తమ పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు/కేసులను పరిష్కరించుకోవాలని కోరుతుంది.

సందర్శించాల్సిన స్థలం: జుడిషియల ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కోర్ట్స్ పాడేరు, చింతపల్లి, నర్సీపట్నం , అరకు సమయం: 10.00 గంటలకు మరియు ఇతర వివరాల కోసం దయచేసి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించండి.

## మేభ నుండి దోడిపుట్టు జంక్షన్ వరకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



* మాకవరం పంచాయతీ టిడిపి అధ్యక్షులు కొచ్చో కామరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 10.** మండలంలోని మాకవరం పంచాయితీ మేభ గ్రామం నుంచి దోడిపుట్టు జంక్షన్ వరకు రహదారి నిర్మాణానికి బుధవారం మాకవరం పంచాయతీ సర్పంచ్ గంగాధర్, దొడిపుట్టు సర్పంచ్ లతో కలిసి శంకుస్థాపన చేసినట్లు మాకవరం పంచాయతీ టిడిపి అధ్యక్షులు, టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ కొచ్చొ కామరాజు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మేభ గ్రామం నుంచి దోడిపుట్టు జంక్షన్ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు 30 లక్షలతో సుమారు 1.3 కిలోమీటర్ల డబ్ల్యూబిఎం రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారీ దొన్నుదొర ద ృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దీనిపై స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరుకు దొన్నుదొర క ృషి చేశారని అన్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే సరిహద్దు గ్రామ ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని, నిధులు కేటాయింపుకు క ృషి చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్నుదొరకు క ృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణం పట్ల ఆ ప్రాంతపు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, మంగళన్న, భాస్కర్, రఘుపతి, ప్రసాద్, బిర్సా, త్రినాథ్, వర్క్ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో సర్పంచులకు గౌరవం

* ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ ప్రశంసనీయం



**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 10:** గ్రామ పంచాయతీలకు అభివ ృద్ధికి నిధులు, సర్పంచులకు గౌరవం కేవలం కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు స ృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య గ్రామ పంచాయతీల పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ పాలనలో పంచాయతీలకు నిధులూ లేక, విధులూ లేక పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పంపిన గ్రాంట్లు కూడా అప్పటి ప్రభుత్వ విధానాల కారణంగా పంచాయతీలకు సక్రమంగా అందలేదని తెలిపారు. గ్రామ స్థాయిలో అవసరమయ్యే బ్లీచింగ్ పౌడర్ వంటి ప్రాథమిక సామగ్రి సరఫరాలో కూడా ఇబ్బందులు తలెత్తేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. పంచాయతీల పనితీరుకు కావాల్సిన స్వేఛనే, ఆత్మనిఠరేతను పూర్తిగా తగ్గించిన పరిస్థితి నెలకొన్నదని గంగులయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయతీలకు పునరుత్తేజం లభించిందని, సర్పంచ్లకు గౌరవం పెరిగేలా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. రిపబ్లిక్ డే సందరరేగా జనవరి 26న నిర్వహించే సర్పంచ్ జెండా పండుగకు ప్రభుత్వం గణనీయంగా నిధులు పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిర?యాన్ని ప్రజలు స్వాగతించాలని గంగులయ్య పిలుపునిచ్చారు.

## జాతీయ ఆహార భద్రతా పథకం - ఆసరాడలో రాజ్మా పంటపై రైతులకు శిక్షణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 10:**జాతీయ ఆహార భద్రతా పథకం లో భాగంగా రింతాడ %జూఖఅఎ%ఆసరాడ గ్రామంలో రాజ్మా క్లస్టర్ ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు రాజ్మా పంటలో అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన పంట యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ చర్యలపై మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు వివరించారు. పంట ఆరోగ్యం మెరుగుపరచడంలో కీలకమైన వేపనూనెను 90% రాయితీపై రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొట్టడం శరబన్న పడాల్, కూటమి నాయకులు రంగారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌందర్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులకు ప్రయోజనకరమైన ఈ ప్రదర్శన స్థానికంగా మంచి స్పందనను పొందింది.

# 87 వార్డ్ లోపలు అభివృద్ధి పనులకు పల్లా చేతుల మీదుగా శంకుస్థాపనలు

**కూర్మన్న పాలెం : పెన్ పవర్ ,డిసెంబర్ 10** మహా విశాఖ నగర పాలక సంస్థ 87 వారి పరిధిలో ఫుట్పాత్ మరియు బిటి రోడ్డు అభివృద్ధి పనుల నిర్మాణం కొరకు సుమారు ఏడు కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం అధ్యక్షన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ రావు , పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని,అందులో భాగంగా అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టం సెరవేగంగా పూర్తిచేయిస్తున్నామని అనంతరం శంకుస్థాపన పనులు త్వరగా పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని కూటమి ప్రభుత్వం అభివృద్దె కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీను, కార్పొరేటర్ మొల్లు ముత్యాలు వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, బిజెపి నాయకులు బొండా ఎల్లజీ, సెక్రెటరీ బొట్టా ప్రకాష్,బెల్లంకొండా రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, కాంద్రేగుల శ్రీనివాసనాయుడు,పావాడ వెంకటరమణమూర్తి, జనసేన నాయకులు కర్రీ నర్సింగ్, డీవీ సూరిబాబు, బొడ్డా సన్యాసి, పి. పెంటయ్య,ఆనంద్ కుమార్, కనక సత్యం,జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను,పోతల కృష్ణ,ఆదినారాయణ,భాగ్య లక్ష్మి, కళ్యాణ్ చక్రవర్తి, బలిరెడ్డి నాగేశ్వరావు, కిరణ్ కుమార్, దాలయ్య, ఏటీఎన్ మూర్తి, వెంకటేష్, గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు, తిరుమలనగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రచ్చబండ కొరకు శంకుస్థాపన..!



**హుకుంపేట డిసెంబర్ 10 :**అల్లూరి సీతారామ జిల్లా అరకు నియోజకవర్గం రాప పంచాయతీ కె తాడేపుట్టు గ్రామంలో రచ్చబండ కొరకు శంకుస్థాపన చేశారు హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి జన్ని లింగన్న మాట్లాడుతూ. రచ్చబండ నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని. గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా అక్కడ ఉంటుందని అలాగే అధికారులు ఎవరైనా గ్రామాన్ని సందర్శిస్తే రచ్చబండ దగ్గర చేరుకొని గ్రామ ప్రజలు వారి వారి సమస్యలను ప్రజలు అధికారులకు తెలియజేయడానికి. ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోశాధికారి జన్ని కొండబాబు మరియు వార్డ్ నెంబర్ జన్ని గాసన్న సిదరి అప్పారావు శతక బాలన్న సిదరి దేవుడు మరియు. గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థి సాత్విక్‌కు రాష్ట్ర స్థాయి స్వర్ణం

**జాతీయ పోటీలకు అర్హత**



**భిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 10 :** పల్నాడులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎస్‌జీ ఎఫ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో చంద్రం పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి సాత్విక్ స్వర్ణ పతకం సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. తన అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిసిన సాత్విక్, రాబోయే జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక కావడం విశేషం.సాత్విక్ విజయం పట్ల పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ములుగు వెంకటరావు సంతోషం వ్యక్తం చేస్తూ,"మన పాఠశాలకు ఇది గొప్ప గౌరవం. సాత్విక్ కృషి, నియమం ఫలిం చింది. జాతీయ స్థాయిలో కూడా అతడు విజ యం సాధిస్తాడనే నమ్మకం ఉంది" అని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు సాత్విక్‌ను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు లలిత్ కుమార్ మాట్లాడుతూ, "సాత్విక్ జాతీయ స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తాడని ఆశిస్తున్నాం" అన్నారు. ప్రాంత ప్రజలు కూడా సాత్విక్ విజయాన్ని శ్లాఘిస్తూ తమ ఆశీస్సులు అందించారు.

# దక్షిణంలో ఝులిలెత్తిన 'కోటి సంతకాల' ఆందోళన

- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ భారీ బైకుర్యాలీ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 10 :**రాష్ట్రంలో ప్రభుత్వ పేదల మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేప. ట్టిన కోటి సంతకాల ఉద్యమం దక్షిణ నియోజక వర్గంలో హోరెత్తించింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపుతో దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమా ర్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ వేగం పెరిగింది.నగరంలోని 14 వార్డుల్లో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకుల సమన్వ యంతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాల్లో ప్రజలు భారీగా స్పందించారు. సేకరించిన 60,000 సంతకాల ప్రతులను ఆశీలమెట్ట వైసీపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీతో జిల్లా పార్టీ కార్యాలయానికి వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో అందజేశారు. చంద్రబా బు కుట్రతో 17 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వాసుపల్లి ఆరోపణ

జగన్మోహన్ రెడ్డి చేపట్టిన శ్రేయోభిలాషి పాలన ను భూస్థాపితం చేయాలన్న కుట్రతో చంద్రబా బు ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వైపు నెడుతోందని వాసుపల్లి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రైవేటీ కరణ వల్ల పేదలకు ఉచిత వైద్యం అందనని, బోధనాసుపత్రుల్లో నిర్ధారణ పరీక్షలు, ఇన్‌పే షెంట్ మెడిసిన్స్‌కి చార్జీలు విధించే అవకాశ ముందని ఆయన హెచ్చరించారు.రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లను కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు ఇవ్వాల్సి ఉండగా 700 సీట్లు కోల్పోయామని, వచ్చే సంవత్సరం మొత్తం 2450 సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.జగన్ ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక నిర్మాణం 1947 నుంచి 2022 వరకూ రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా, జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా ఏకకాలంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను స్థాపించడం




చరిత్రా త్మకమని వాసుపల్లి గణేష్ గుర్తుచేశారు.

ఇవాటిలో 7 కాలేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండగా, ఐదింట్లో ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.మిగిలిన 10 కాలేజీల పనులు వివిధ దశల్లో ఉండగా, వైసీపీ ప్రభుత్వం వెళ్లే సమయానికి రూ.3,000 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్

కొత్త మెడికల్ కళాశాలల కోసం ఏటా రూ.1, 000 కోట్లు కేటాయిస్తే ప్రభుత్వమే నిర్వహిం చగలిగేది, కానీ కూటమి ప్రభుత్వం పీపీపీ పేరుతో ప్రజలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ఆయన విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వాన్ని వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసి, నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే పూర్తి చేసి నడపాలని డిమాండ్ చేశారు.నాయకులు, కార్య కర్తల భారీ పాల్గొనడం

ఈ కార్యక్రమంలో కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భీమిలిలో కోటి సంతకాల ర్యాలీ కి ప్రతిభావంతమైన ప్రజామద్దతు

- జిల్లా కేంద్రానికి పత్రాలను అందజేసిన చిన్న శ్రీను



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 10 :**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరే కంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన లిలి'కోటిసంతకాలు సహకరణ కార్యక్ర మం'లో భాగంగా భీమిలి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలను అధికారికంగా జిల్లా కేంద్రానికి పంపించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని భీమిలిలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి ని యోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను తన కుమార్తె సిరిసహస్ర సిరిమ్మ తో కలిసి పత్రికా సమావేశం నిర్వహిం చారు.తదుపరి, తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైయస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రజలు ఇచ్చిన మద్దతుతో సేకరించిన సంతకాల పత్రాలను అక్కడినుంచి జిల్లా కేంద్రానికి తరలించారు.

ర్యాలీలో నియోజకవర్గం పరిధిలోని పార్టీ %ాజుజ% సభ్యులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ కమిటీలలో హోదాదా రులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం లక్ష్యం



**పార్టీ బలోపేతంపై ఎమ్మెల్యే గంటా దృష్టి**

**భీమిలి, పెన్ పవర్, డిసెంబర్ 10 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజ యాన్ని సాధించేందుకు పార్టీని పటిష్టంగా బలో పేతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు కీలక సూచనలు చేశారు. భీమిలి రూరల్, పద్మనాభం, ఆనందపురం మండలాల ప్రముఖ నేతలతో బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశమై పార్టీ కార్యకలా పాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.పార్టీని సంస్థాగతంగా మరింత బలపర్చాలి, ప్రజల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చాటి చెప్పాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలల వ్యవధిలో మూడు మండలాల్లో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని ఆయన ఈ సందర్భంగా ఆరా తీశారు.సంక్షేమ పథకాల జమపై సమస్యలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వాహన మిత్ర వంటి పథకాల సొమ్ము కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల జమ కాలేదని మండల నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పౌజ్ పెన్షన్లు అందుతున్నప్ప టికీ కొత్త పెన్షన్ల కోసం భారీ సంఖ్యలో వినతులు వస్తున్నాయని తెలిపారు.వైసీపీ దుష్ప్ర చారం అధికారుల పై అసంతృప్తి

పూర్వ ప్రభుత్వం ఇచ్చిన కాలనీలలో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇస్తామని తప్పుడు ప్రచారం చేస్తూ వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పద్మనాభం మండల నాయకులు ఆరోపించారు.సచివాలయం, రెవెన్యూ శాఖల్లో ని కొందరు ఉద్యోగులు ఆ పార్టీ ప్రభావానికి లోనవుతున్నారని కూడా ఫిర్యాదు చేశారు.

అలాగే, సమర్థంగా పనిచేసే సచివాలయ సిబ్బందిని డిప్యుటేషన్ పై జిల్లా కార్యాలయా లకు తరలించడం వల్ల సమస్యలు పెరిగాయని చెప్పారు.

# బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీ

**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 10 :**పద్మనాభం మండలంలోని రేవిడి గ్రామంలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలన కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.




ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ, ధాత్రి ఫౌండేషన్, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ర్యాలీ సచివాలయం నుంచి ప్రారంభమై పీహెచ్‌సీ వద్ద ప్రతిజ్ఞతో ముగిసింది.బాల్యవివాహాలపై గ్రామీ ణ, పట్టణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు అవగా హన కల్పించాలని, ప్రతి ఒక్కరూ సమాజ బాధ్యతగా భావించి బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణలో భాగస్వాములు కావాలని రామలక్ష్మి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రూపాకుల రవికుమార్‌తో సహా స్థానిక అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై సురేష్ కుమార్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 10:**గూడం కొత్త వీధి మండలంలోని రింతాడ జంక్షన్‌లో జీకే వీధి ఎస్సై సురేష్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి ముఖ్యమైన పత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకుని ఉండాలని తెలిపారు.అదేవిధంగా, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై సురేష్ కుమార్ సూచించారు. పత్రాలు లేని వాహనదారులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయాలి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 10:**మండలంలోని ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం లేక సుమారు 40 మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే భవనం మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని ముక్కలి మహేష్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దులు వంతల మల్లేశ్వరరావు, వంతల హరి, కిలో రాజు, మఠం సిద్దేశ్, అలాగే తెదేపా నాయకులు కొర్ర బలరాం, కొర్ర భాస్కర్ హాజరయ్యారు.

# వందే మాతరానికి 150 సంవత్సరాలు- బూసుకొండలో ఎన్ ఎస్ ఎస్ ర్యాలీ



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 10:**బంకిచంద్ర చటర్జీ రాసిన వందే మాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో బూసుకొండ గ్రామంలో సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు కిషోర్, శ్రీనివాస్ నిర్వహించడం జరిగింది. వ్యక్తిగత సేవా శిబిరంలో భాగంగా జరిగిన ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ కార్యకర్తలు "భారత్ మాతాకీ జై" అనే నినాదాలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. శంకర్రావు కూడా ఈ ర్యాలీని సందర్శించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంకిచంద్ర చటర్జీ రచించిన గేయం స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వంపై విద్యార్థులు, వాలంటీర్లు పొందిన ప్రేరణను వివరించబడింది. వందే మాతరం గేయం గొప్పతనాన్ని, భారతీయ స్వతంత్ర ఉద్యమంలో దాని పాత్రను ప్రతి ఒక్కరికి తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

- ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల పరిష్కారానికి ప్రత్యేక అవకాశం
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 10 :**
వాహనదారులకు శుభవార్త. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 13వ తేదీ శనివారం నాడు జరగనున్న జాతీయ లోక్ అదాలత్లో ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన పెండింగ్ ఈ–చలాన్లను సులభంగా, తక్కువ సమయంలో పరిష్కరించే ప్రత్యేక అవకాశం కల్పించనున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు మరియు జిల్లా జడ్జి సూచనల మేరకు ఈ లోక్ అదాలత్ నిర్వహించబడుతున్నదని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లపై ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా కాంపౌండింగ్ పరిష్కరించుకునే అవకాశం ఉండటం వలన ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సిన ఇబ్బందులు తప్పనున్నాయని ఎస్పీ అన్నారు.
ఈ లోక్ అదాలత్ ప్రత్యేకతలు..
దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ ఈ–చలాన్లను ఒకే రోజులో క్లియర్ చేసుకునే అవకాశము. ఎలాంటి అదనపు రౌండ్లు లేకుండా రాజీ విధానంలో చలాన్ల పరిష్కారం. కోర్టు హాజరు, తేదీలు వంటి ఇబ్బందులు లేకుండా త్వరిత న్యాయ పరిష్కారం. ఇది ప్రజలకు సమయం మరియు శ్రమను ఆదా చేసే గొప్ప అవకాశం. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, జిల్లా ప్రజలు, వాహనదారులు ఈ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకుని తమ ట్రాఫిక్ పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకోవాలి. భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు రాకుండా ముందుగానే కేసులను పరిష్కరించుకోవడం మంచిదని సూచించారు.
ఎక్కడ సంప్రదించాలి..?
వాహనదారులు తమ ప్రాంతంలోని దగ్గరలోని పోలీస్ స్టేషన్, లేదా కోర్టు పరిధిలోని న్యాయ సేవా సదన్ను సంప్రదించడం ద్వారా చలాన్ల వివరాలు, ప్రక్రియ, చెల్లింపు సమాచారం వంటి అంశాలను తెలుసుకోవచ్చు.
జిల్లా పోలీసుల విజ్ఞప్తి..
అనకాపల్లి జిల్లాలోని అన్ని వాహనదారులు తమ పెండింగ్ చలాన్లను పరిశీలించి, డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ను ఉపయోగించుకుని, ట్రాఫిక్ కేసులను తక్షణమే పరిష్కరించుకోవాలని జిల్లా పోలీసు శాఖ కోరింది.

## టీడీపి నాయకుడు లక్ష్మణ్ మరణం బాధాకరం

టీడీపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబరు 10.**మండలంలోని మజ్జిగూడ గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు మజ్జి లక్ష్మణ్ కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ మరణించడం చాలా బాధాకరమనీ టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంచి వ్యక్తి ఎప్పటి నుంచో టిడిపి పార్టీ అభిమానిగా కార్యకర్త గా ఉంటూ అందరితో కలసి పని చేస్తూ సహృదయుడని, మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. టిడిపి నాయకుడు చిన్నికు తాతయ్య కావటం విశేషం. వారి కుటుంబానికీ పరామర్శించిన వారిలో సర్పంచ్లు వండెడాబు లక్ష్మణ్ ,కోడా శివ శంకర్, నాయకులు జగత్, కొండలరావు, రాంబాబు తదితరులు ఉన్నారు

## డిజిటల్ ఎడ్యుకేషన్ పై రెండు రోజుల సెమినార్

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, ఎం .విజయభారతి.

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 10:**–చింతపల్లి డిగ్రీ కళాశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్ పై రెండు రోజుల సెమినార్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయభారతి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిఎం ఉషా స్కీం సహకారంతో డిజిటల్ ఎడ్యుకేషన్ పాలసీ ఇంప్లికేషన్ ఇన్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రాస్పెక్ట్ మరియు ఛాలెంజర్స్ అనే అంశంపై రెండు రోజుల సెమినార్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ వి ఎస్ శర్మ, వేలూరి కీలక ఉపన్యాసం అందించారన్నారు. రిసోర్స్ పర్సన్ గా జిడిసి నందికొట్కూరు కామర్స్ లెక్చరర్ డాక్టర్ పరిమళాదేవి క్లస్టర్ విశ్వవిద్యాలయం కర్నూలుకు చెందిన కె.వి.ఆర్ డిగ్రీ కళాశాల మ్యాథమెటిక్స్ లెక్చరర్ డాక్టర్ టి సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల అర్పణతో ప్రారంభమై తోలుబొమ్మలాట విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు దింసా నృత్యాలతో కళాశాల ఆవరణ కలకలలాడిందని తెలిపారు. రోజులపాటు పలువురు పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాత్రుడు, పి యం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ వి రమణ, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోటలో ఘనంగా మానవహక్కుల దినోత్సవం

### జీవించే హక్కు అంటే గౌరవంగా జీవించడం
### న్యాయమూర్తి బి.కనకలక్ష్మి




**శృంగవరపుకోట, పెన్ పవర్, డిసెంబరు 10 :**
ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా మండల న్యాయ సేవల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు విశేష స్పందనను సాధించింది. కార్యక్రమానికి శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి బి. కనకలక్ష్మి అధ్యక్షత వహించారు.
సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తి బి. కనకలక్ష్మి మాట్లాడుతూ..
డిసెంబర్ 10వ తేదీని ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ప్రపంచ మానవహక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దీని ప్రధాన ఉద్దేశం ప్రపంచ పౌరులందరికీ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం అని తెలిపారు. జీవించే హక్కు అనేది కేవలం బ్రతకడం మాత్రమే కాక, గౌరవంతో జీవించే హక్కు కూడా అవుతుందని గుర్తుచేశారు. మానవహక్కులు దేశాల రాజ్యాంగాల ద్వారా, అంతర్జాతీయ చట్టాల ద్వారా బలమైన రక్షణ పొందుతున్నాయని పేర్కొన్నారు. న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రజలు చట్టం, న్యాయవ్యవస్థను ఆశ్రయించాల్సిన అవసరం ఉందని సూచించారు. స్థానిక సమస్యలపై స్వరమెత్తగలిగితేనే మానవ హక్కులు కాపాడతామని అభిప్రాయపడ్డారు.
హెచ్ఆర్సిఐ జిల్లా కార్యదర్శి యల్లపు సన్యాసిరావు మాట్లాడుతూ, మానవ హక్కుల ఉల్లంఘనలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై సంస్థ ద్వారా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని చెప్పారు. వార్డు సభ్యుడు డా. చిప్పాడ శేషగిరిరావు జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల సంఘాల పనితీరును వివరించారు. న్యాయవాదులు యం.అనురాధ, లోక్ అదాలత్ సభ్యుడు బి.సత్యన్నారాయణ విద్యార్థులకు మానవ హక్కుల భావన, వాటి ప్రాముఖ్యతపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఆర్.సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ చల్లా రామకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ యమ్. భాస్కరరావు, ఏఎస్ఐ గోవిందరావు, కోర్టు సిబ్బంది కె. శ్రీనివాసరావు, హెచ్ఆర్సిఐ రాష్ట్ర ప్రోగ్రాం కార్యదర్శి ఎ.రమణ, దక్షిణ భారత జనరల్ కార్యదర్శి పి.అన్వేష్, ఎ. ప్రభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు హెచ్ఆర్సిఐ సభ్యులు దుశ్శాలువాలు అర్పించి ఘనంగా సత్కరించారు. అనంతరం మానవ హక్కులను కాపాడుకుందామనే నినాదాలతో విద్యార్థులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుక ప్రాంతంలో మానవహక్కులపై అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

# ఘనంగా 11వ విడత మొబైల్ రికవరీ మేళా నిర్వహణ




**బాధితులకు రూ.1.50 కోట్ల విలువైన 750 మొబైళ్ల అందజేత**

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 10 :** పౌరుల ఆస్తి రక్షణను ప్రధాన ధ్యేయంగా చేసుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పనిచేస్తున్న అనకాపల్లి జిల్లా పోలీసుశాఖ మరోసారి ప్రజల అభినందలు అందుకుంది. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించిన 11వ విడత మొబైల్ రికవరీ మేళాలో భాగంగా, గత కొద్ది నెలల్లో రికవరీ చేసిన 750 మొబైల్ ఫోన్లను (విలువ రూ.1.50 కోట్లు) బాధితులకు స్వయంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా అందజేశారు.
రికవరీలో అనకాపల్లి జిల్లాకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు..
ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఐటీ కోర్ టీమ్ నిరంతర కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత విడత రికవరీ 750 మొబైల్స్ లో యాపిల్, శాంసంగ్, వివో, రెడ్మీ వంటి పలు ప్రముఖ బ్రాండ్ల ఫోన్లు ప్రజలకు తిరిగి అందజేయడం జరిగింది. ఏకకాలంలో అత్యధిక రికవరీలు 2022 జూన్ 1 నుండి ఇప్పటివరకు మొత్తం 11 విడతల ద్వారా 4,086 మొబైల్ ఫోన్లు తిరిగి పొందబడ్డాయి. వీటి మొత్తం మార్కెట్ విలువ రూ.6.77 కోట్లు.
ఈ ఏడాద అలోన్ లోనే కేవలం ఈ సంవత్సరంలో జరిగిన మూడు రికవరీ మేళాల్లోనే 1,880 మొబైల్స్ (విలువ సుమారు రూ.3.70 కోట్లు) బాధితులకు అందించారు.
జిల్లా హద్దులు దాటి రికవరీ ు ఐటీ కోర్ టీమ్ అద్భుత ప్రతిభ..
ఎస్పీ తుహిన్ సిన్హా గర్వంగా తెలియజేస్తూ.. మన బృందం కేవలం జిల్లాలోనే కాదు, తూర్పు గోదావరి, అనంతపురం, శ్రీ సత్యసాయి వంటి పొరుగు జిల్లాలు, అలాగే ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో కూడా సాంకేతిక ఆధారాలతో గాలింపులు చేసి ఫోన్లను రికవరీ చేసిందని పేర్కొన్నారు. ఇలాంటి అంతర్రాష్ట్ర రికవరీలు అనకాపల్లి పోలీసు శాఖకు వచ్చిన ప్రజాభిమానాన్ని మరింత పెంచాయి.
మొబైల్ ప్రాముఖ్యతపై ఎస్పీ సందేశం..
ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ కేవలం పరికరం కాదు. అది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత గుర్తింపు. ఫోటోలు, యూపీఐ బ్యాంకింగ్, ముఖ్యమైన నోట్స్, ఆల్ ఇంతటితో ముగియలేదని ఎస్పీ అన్నారు. గత మేళాలో ఒక విద్యార్థిని తన కాలేజీ నోట్స్ ఫోన్లో ఉన్నందున తిరిగి దొరకడం పట్ల వ్యక్తీకరించిన ఆనందాన్ని గుర్తుచేసుకుంటూ..బాధితుల కళ్లలో కనిపించే ఆ సంతోషమే మా బృందానికి నిజమైన బహుమతని అన్నారు.
ఫిర్యాదు విధానాన్ని పూర్తిగా సులభతరం చేసిన అనకాపల్లి పోలీస్..
మొబైల్ తప్పిపోయినప్పుడు స్టేషన్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కేవలం ఒక క్లిక్తో ఫిర్యాదు చేసే విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. సిఈఐఆర్ పోర్టల్
కేంద్ర ప్రభుత్వం అందించిన %ఒఒఒ.ఎవఱతీ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైటులో "%఑ాశీర్ వీశీఎఱశ్రీవ%" ఆప్షన్ ద్వారా ఐఎంఈఐ నంబర్ నమోదు చేసుకోవచ్చు. వాట్సాప్ సేవ అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారిక వాట్సాప్ నంబర్ 93469 12007 కు "%ఎఱ%" పంపితే, వెంటనే వచ్చే లింక్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. ఈ సౌకర్యాల వల్లే ప్రజలు వేగంగా సమాచారాన్ని అందించగలుగుతున్నారు. వాటిని అనుసరిస్తూ ఐటీ కోర్ టీమ్ రికార్డు స్థాయిలో రికవరీలు సాధిస్తోంది.
అత్యుత్తమ సేవలకుగాను కార్మికులకు ప్రశంసలు, రివార్డులు..
రికవరీ కార్యకలాపాల్లో కీలకపాత్ర పోషించిన సైబర్ సెల్, ఐటీ కోర్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ సెల్ సీఐ బెండి వెంకటరావు, ఐటీ కోర్ ఎస్సై సురేష్ బాబు, ఇతర సిబ్బంది హెచ్సి లక్ష్మీపతి రావు, పీసీలు అనంత కళ్యాణ్, గోవిందరావు, దిలీప్ కుమార్, నరేష్, హోం గార్డులు సింహాచలం, రమేష్ కుమార్ తదితరులకు ప్రశంసా పత్రాలు మరియు నగదు రివార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్. మోహన్ రావు, ఇతర ఇన్స్పెక్టర్లు, ఐటీ కోర్ బృందం, సిబ్బంది పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసు చేపట్టిన "మొబైల్ రికవరీ మేళా" రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా కూడా పోలీసింగ్లో ఒక ఆదర్శమయిన ప్రాజెక్టుగా నిలుస్తోంది. సాంకేతికతను వినియోగిస్తూ, అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేస్తూ, సాధారణ ప్రజల ఆస్తులను రక్షించి వారికి తిరిగి అందించడం అనకాపల్లి పోలీసుల కృషికి నిదర్శనం.

# గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 3 ఏళ్ల జైలు

అక్రమ రవాణాపై జిల్లాలో పోలీసులు మరో విజయవంతమైన దెబ్బ



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 10 :** స్థానిక అనకాపల్లి జిల్లా మాకవరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో వెలుగులోకి వచ్చిన గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.5వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నేడు కీలక తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించని పక్షంలో ఇద్దరికీ అదనంగా రెండు నెలల జైలు శిక్షను కూడా కోర్టు నిర్ణయించింది. తమిళనాడుకు తరలింపుపై ప్రణాళిక, బస్సులో గంజాయి రవాణా ప్రయత్నం. శిక్ష పడిన నిందితులు గోవిందరాజ్ సెల్వరాజ్ (ఏ–6), 30 ఏళ్లు, రాజమణి (ఏ–7), 32 ఏళ్లు, ఇద్దరూ తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై జిల్లాకు చెందినవారు.
2023 మే 18న సాయంత్రం 7 గంటల సమయంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మాకవరపాలెం ఎస్సై పి. రామకృష్ణ బృందం కొండల అగ్రహారం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టింది. ఈ సమయంలో నర్సీపట్నం వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సును ఆపి తనిఖీ చేయగా, ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్రవర్తించడం గమనించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను పరీక్షించగా మొత్తం 18 కేజీల గంజాయి బయటపడింది. ప్రాథమిక విచారణలో, ఇద్దరూ ఆటో బాలా (ఏ–1) సూచన మేరకు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయి తెచ్చి తమిళనాడుకు తరలిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.
దర్యాప్తు, సాక్ష్యాలతో కోర్టు నెగ్గిన కేసు..
మొదట ఎస్సై పి.రామకృష్ణ నిందితులను అరెస్ట్ చేయగా, తర్వాత ఎస్సై డి. దామోదర నాయుడు కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ రావు సమర్పించిన సాక్ష్యాలు, వాదనలు కేసును బలోపేతం చేశాయి. అన్ని అంశాలను పరిశీలించిన కోర్టు నిందితులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడ్డారని నిర్ధారించి శిక్షను ఖరారు చేసింది.
పోలీసుల పనితీరు ఫలితమిది' ఎస్పీ తుహిన్ సిన్హా..
జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ తీర్పును అనకాపల్లి పోలీసుల సమర్థవంతమైన నిఘా, దర్యాప్తుకు నిదర్శనంగా అభివర్ణించారు. అరెస్ట్ చేసిన ఎస్సై పి.రామకృష్ణ, దర్యాప్తు చేసిన ఎస్సై డి.దామోదర నాయుడు, కేసు నడిపిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, మాకవరపాలెం పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# భక్త సంరక్షణ కోసమే తిరుమలలో శ్రీవారు -ప్రవచననిధి డా. ఆకెళ్ల విభీషణ శర్మ ప్రవచనం



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 10**
భక్త జన సంరక్షణ కోసమే తిరుమలలో శ్రీవారు వేంచేసి ఉన్నారని ప్రముఖ ప్రవచనకర్త ప్రవచన నిధి బిరుదాంకితులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ ఉద్ఘాటించారు. రుషిపీఠం విశాఖపట్నం సత్సంగ్ ఆధ్వర్యాన ఎంవీపీ కాలనీ ఆరో సెక్టార్లో బుధవారం నుంచి నాలుగు రోజుల వేంకటేశ్వర వైభవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రవచన కార్యక్రమంలో ఆయన అనుగ్రహభాషణం చేస్తూ కలియుగ దైవం వేంకటేశ్వరుణ్ణి దర్శించుకుంటే కలియుగ దోషాలు తొలగిపోయాయన్నారు. మానవ శరీరం పంచ భూతాలూ ఇమిడి ఉన్నాయని ఆయన వివరించారు. అగ్ని మనలో ఉంది గనుక తిన్న ఆహారం జీర్ణమౌతుందన్నారు. కలి రొదలకు దూరంగా ఉండాలంటే ప్రత్యక్ష దైవం తప్ప వేరే దిక్కు లేదని ఆయన పేర్కొన్నారు. సూర్యుడైనా చంద్రుడైనా ఆయన దివ్య ఆజ్ఞలకు లోబడి తమ ధర్మాలను నెరవేరుస్తున్నట్టు వివరించారు. గ్రహ వేదనలు, గృహ వేదనలు తొలగిపోవడానికే నవగ్రహ వేదాలు తొలగించే శ్లోకం సుప్రభాత సేవలో ధ్యానం చేస్తామన్నారు. ఇంద్రియముల అవసరం లేకుండా ఆయన ఏ పనైనా చేయగలడు. ఆయనను కొలవడం సేవించడం తప్ప మానవాళికి మరో విధి లేదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ రక్షించేవాడు కలియుగ వెంకటేశ్వరుడు అని ఆయన వివరించారు. భక్తులందరినీ కనికరించే దయా సింధువు శ్రీ వెంకటాచలం అని ఆకెళ్ల పేర్కొన్నారు.

పరమాత్ములూ భార్యా విధేయులే..!

పరమాత్ములూ భార్యా విధేయులేనని డాక్టర్ విభీషణ శర్మ ఉటంకించారు. లోకంలో అంతా భార్యా విధేయులే. అంగీకరించడానికి అహం అడ్డం వచ్చినా... అని ఆయన పేర్కొన్నారు. గురువారం అన్నకూటోత్సవంలో పూలంగి సేవలో విశేషాలను ఆకెళ్ల వివరించారు. పచ్చకర్పూరం ఆరు మాసాలు మానకుండా రాస్తే శిల కూడా కరిగిపోతుంది.
కానీ రోజూ పచ్చ కర్పూరంతో సేవించినా కరగకపోవడం ఒక శాస్త్రీయ నిదర్శనం అని ఆయన వివరించారు. మహా లక్ష్మి, కుంతీదేవి ల విశిష్ఠతలు ఆయన ప్రవచనంలో వెలువరించారు. అందరి గుండె గదుల్లోనూ ఆ శ్రీ మహా విష్ణువు కొలువై సమస్త జీవరాశుల రూపంలో ఉంటడని తెలపడానికే ఊంజల సేవ అన్నారు. మాత్రా ప్రసాదం, అనేక విశిష్ఠతలు ఆయన ప్రవచనంలో పొంగిపొర్లాయి. కలియుగ అంతం గురించి అనేకులు చెప్పే వ్యాఖ్యానాలు ఆయన త్రోసిపుచ్చారు. విశేష సంఖ్యలో హాజరైన భక్తులతో ఆ ప్రాంగణం కిట కిటలాడి

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి:

# జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ, ఇప్పటివరకు రైతుల నుంచి 1.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే పంటను అమ్ముకునేలా అధికారులు పర్యవేక్షణను పెంచాలని సూచించారు. రైతులకు వారి ధాన్యం విలువ నిర్ణీతకాలంలో చేరేలా ఎఫ్టీవోలను త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు.రైస్‌మిల్లుల వద్ద ట్రక్కులు నిల్వ ఉండకుండా వెంటనే ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలని జేసీ పేర్కొన్నారు. రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేస్తే ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం సజావుగా ముందుకు సాగుతుందని చెప్పారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, డీఎస్వో సత్యనారాయణ రాజు, ఎడీఏలు, ఏవోలు, సీఎస్డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎద విధానంలో దాళ్వా సాగు: ఖర్చు తగ్గింపు, కూలీల కొరత అధిగమించే మార్గం



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 10**: కరప మండలం జెడ్.భావారం సొసైటీ ఆవరణలో బుధవారం మండల వ్యవసాయ అధికారిణి (ఏవో) ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం రైతుల దృష్టిని దాళ్వా సాగులో అనుసరించాల్సిన ఆధునిక, ఖర్చు తగ్గించే పద్ధతుల వైపు మళ్లించింది. ?ఈ సందర్భంగా ఏవో ఇమ్మిడిశెట్టి సత్య మాట్లాడుతూ, రైతులు దాళ్వా పంటకు సంబంధించిన పనులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ముఖ్యంగా, ఎద విధానంలో సాగు చేపట్టడం ద్వారా పెట్టుబడి ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని, నేడు ప్రధాన సమస్యగా ఉన్న కూలీల కొరతను కూడా సమర్థవంతంగా అధిగమించవచ్చని ఆమె వివరించారు. భూమి ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, రైతులు వ్యవసాయ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగలబెట్టవద్దని, వాటిని పొలాల్లోనే కుళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరారు. వ్యర్థాలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యంతో పాటు నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆమె స్పష్టం చేశారు. దాళ్వా సాగుకు అవసరమైన ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, తొలకరి పంట నమోదు ఆధారంగా రైతులకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఎరువుల వినియోగంలో కీలక సూచనలిస్తూ, భాస్వరం (ఫాస్ఫరస్) ఎరువు మొత్తాన్ని దమ్ములో వేసి, మిగిలిన నత్రజని, పొటాష్ ఎరువులను కేవలం రెండు మోతాదులలో అందిస్తే సరిపోతుందని ఏవో తెలిపారు. దాళ్వా సాగులో పాటించాల్సిన మెరుగైన పద్ధతులపై ఆమె రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బండారు శ్రీరాములు, గ్రామ వ్యవసాయ సహాయకులు యం.అంబేద్కర్, ఏ.సురేష్, జడ్.భావారం సొసైటీ చైర్ పర్సన్ గంటా వీరన్న చౌదరి, కూటమి నాయకులు బత్తుల సతీష్, బోనాసు పుల్లయ్య ప్రసాద్, వీరంరెడ్డి ముత్యాలరావు, గోన ఆంజనేయులు, సొసైటీ సీఈవో రాయుడు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం

**కోటి సంతకాల సేకరణ లో సిటీ నుంచి 50 వేలకు చేరిక**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా బుధవారం కోటి సంతకాల సేకరణ ముగింపు దశ కు చేరుకున్న క్రమంలో సిటీ నియోజకవర్గం నుండి సుమారు 50 వేల సంతకాలకు చేరుకున్నాయని, ప్రస్తుతం 40 వేల పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయం నకు జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ పంపించారు. పార్టీ కార్యాలయం వద్ద ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం ఇప్పటికే 5 కాలేజీలు రెండవ సంవత్సరం నడుస్తున్నా యన్నారు.ప్రజా సంక్షేమ వ్యతిరేకి నారా చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విమర్శించారు.
ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ పార్టీ గత కొన్ని రోజులుగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రమంతటా చేస్తున్నామన్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తూ వారే స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారన్నారు.ఈ నెల 16 వ తారీఖున రాష్ట్ర గవర్నర్ ని కలసి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలని పార్టీ నేతలు, విద్యార్థులు ప్రజలు కోరతమన్నారు. ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ శ్రేణులు రాష్ట్రమంతటా పూర్తిచేసి అవసరమైతే హై కోర్టు లేదా సుప్రీమ్ కోర్టు కు వెళ్లి విద్యార్థుల ఆశలను ప్రజల శ్రేయస్సు కోసం పోరాడతామని భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు, , పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్ లక్ష్యంతో అవగాహన

**ఐడియల్ డిగ్రీ కాలేజీలో కార్యక్రమం**




**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా కాకినాడ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడియల్ డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ%-%విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకంగా మాట్లాడారు.బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం, చట్టపరంగా శిక్షార్హ నేరమని లక్ష్మి తెలిపారు. నవంబర్ 27, 2025 నుండి మార్చి 16, 2026 వరకు దేశవ్యాప్తంగా బాల్య వివాహ నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం,రక్షణకు తీవ్ర ఆటంకాలని,ప్రతి పౌరుడూ బాలలను రక్షించే బాధ్యత వహించాలని సూచించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. వెంకట్రావు మాట్లాడుతూ,18 సంవత్సరాలు పూర్తికాకుండా అమ్మాయికి,21 సంవత్సరాలు పూర్తికాకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టవిరుద్ధమని,బాల్య వివాహ నిషేధ చట్టం 2006 మరియు పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరువాత విద్యార్థులతో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించి, నినాదా లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, జిల్లా బాలల పరిరక్షణ సంరక్షణ అధికారులు కె.శ్రీనివాసరావు, జె.విజయ, క్రాఫ్ కోఆర్డినేటర్ బి.కుమారి,బి.దుర్గా రాణి,ఎస్.చిన్నిబాబు,ఎం.సుధాకర్, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన, ఆదివాసీల 554 గ్రామాలను 5వ షెడ్యూల్డు లో చేర్చాలి



- ఆదివాసీల హక్కులను మానవ హక్కులుగా గుర్తించాలి
- ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు
- అయినాపురపు డిమాండ్

**రాజమహేంద్రవరం పెన్ పవర్, డిసెంబర్ 10:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 554 గిరిజన, ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చి వారికి హక్కులను కల్పించే వరకు ఆదివాసీ మహాసభ న్యాయ పోరాటం చేస్తుందని న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ స్పష్టం చేసారు. ఈ అంశం పై హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తోందని మండిపడ్డారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీల హక్కులను మానవ హక్కులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లడుతూ గిరిజనులు అధికంగా నివశించే గ్రామాలను 5వ షెడ్యూల్డు లో కలపాలనే సమస్యను పరిష్కరించాలని 2019లో అప్పటి గిరిజన సంక్షేమశాఖా మంత్రి పుష్ప శ్రీవాణి అధ్యక్షతన జరిగిన గిరిజన సలహా మండలి 2019లో తీర్మానించిందని గుర్తు చేసారు. అదే మంత్రి ఉన్నత అధికారులతో 5వ షెడ్యూల్లో కలపవలసిన 554 గ్రామాల జాబితా పై చర్చించారన్నారు. కాకినాడ జిల్లాలోని శంఖవరం మండలంలోని 15 , ప్రత్తిపాడు మండలంలోని 14 , రౌతుల పూడి మండలంలో 11 గ్రామాలు మొత్తం 40 గ్రామాలున్నాయన్నారు. 2019లో రంపచోడవరం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కి లేఖ వ్రాసారు. అనంతరం 3 గిరిజన సంఘాలు హైకోర్టులో రిట్ పిటీషన్ (4957/2021 )దాఖలు చేయగా , 2022 ఏప్రిల్లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా 40 గ్రామాలకు 5వ షెడ్యూలు లో చేర్చే చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ఆదేశాలు అమలుకాకపోవడంతో ఇటీవల ఆదివాసి మహాసభ హైకోర్టులో రిట్ పిటీషన్ (.33189/2025) దాఖలు చేసిందన్నారు. దాంతో కాకినాడ జిల్లా కలెక్టరు షాన్మోహన్ ఈ అంశంపై నివేదికలు ఇవ్వాలని పెద్దాపురం ఆర్ డి ఓ, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల తహాశిల్దార్లును, ఎం డి ఓ లను ఈ నెల 2వ తేదీన ఆదేశించారన్నారు.1980 నుండి ఈ సమస్య పెండింగ్లో ఉందని, కాకినాడ జిల్లాలోని ఈ 40 గ్రామాలను 5వ షెడ్యూల్డు లో కలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపినా ఇప్పటికీ చేర్చలేదన్నారు. ఇదిలా ఉండగా, కాకినాడ జిల్లాలో 50 శాతం మించి ఉన్న గిరిజన జనాభా గ్రామాలు మరో 19 ఉన్నాయని వాటిని కూడా 5వ షెడ్యూలులో చేర్చాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. 5వ షెడ్యూల్లో కలపకపోవడం వలన ఆదివాసీలు భూమి పైన, వనరులు పైన హక్కులు పొందలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ మెంబర్ జర్తా సరస్వతి, జీడెం నాగేశ్వరరావు, కాకర దేవీ వరప్రసాద్, జర్తా బాలరాజు, లోతా వెంకట రమణ, ఆవూరి అప్పారావు, రొబ్బాల శ్రీను, సిహెచ్ వెంకటరత్నం, జక్కల పాండవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలి

**స్థానిక 12వ వార్డులో కమిషనర్ రాహుల్ మీనా విస్తృత పర్యటన**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10**:నగరంలోని 12 వ వార్డులో కమిషనర్ రాహుల్ మీనా బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఖాళీ స్థలాలలో చుట్టుప్రక్కల ప్రజలు చెత్త వేయకుండా యజమానులు గ్రీన్ మ్యాట్ లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు నూతన భవన నిర్మాణాలను పరిశీలించారు. నిర్దేశిత ప్లాన్ ప్రకారం నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయాలని, ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్లపైకి వచ్చిన భవనాల ర్యాంపులను తక్షణమే తొలగించాలన్నారు. సెల్లార్ ప్రదేశాలను కేవలం వాహనాల పార్కింగ్ కే మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గౌతమి స్కూల్ వద్ద రహదారి అధ్వానంగా ఉండటంతో నూతన రహదారిని మంజూరు చేశారు. గాంధీనగర్-3 పార్కును సందర్శించి జిమ్ పరికరాలు, ఆట పరికరాలు మరమ్మతు చేయించాలని ఏఈకి సూచించారు. వార్డులో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రజలు బాధ్యతతో పనిచేసి నగరానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, అధికారులు ఉన్నారు.



# కడియం ప్రభుత్వ హాస్పటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,డిసెంబర్ 10**
రోగులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన సేవలు అందించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం కడియం ప్రభుత్వ హాస్పటల్ సి హెచ్ సి సెంటర్ ను ఎమ్మెల్యే గోరంట్ల ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్లమాట్లాడుతూ, రోగులకు సత్వరమే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. హాస్పటల్లో సిబ్బంది కొరత ఉందని పై నివేదిక అందించాలని సూచించారు. రోగులతో మాట్లాడి హాస్పటల్ నందు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం హాస్పిటల్ సూపర్డెంట్ జి.రత్నమాధురితో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. స్క్రబ్ టైఫాస్ వంటి వ్యాధులకు పరీక్షలు చేసేందుకు సౌకర్యాల పై ఆరా తీశారు. వారితోపాటు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం తదితరులు ఉన్నారు.

# ఈనెల 12న టిడిపి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 10**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్ లో ఉన్న ఎంఎస్ఆర్ గ్రౌండ్స్ లో భారీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ వెల్లడించారు. ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి కుటుంబం సహకారంతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి జరిగే వేడుకలకు సిటీలోని 42 డివిజన్ కమిటీలు, సభ్యులు, క్రైస్తవులు తరలి రావాలని విజ్ఞప్తి చేసారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితర టీడీపీ ముఖ్య నాయకులతో పాటు దైవజనులు కూడా పాల్గొటారని వివరించారు. ఆదిరెడ్డి కుటుంబం క్రైస్తవులకు అండగా చర్చిల నిర్మాణం, పాస్టర్లకు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను ఈ ఏడాది ముందుగానే నిర్వహించడానికి నిర్ణయించారన్నారు. క్రైస్తవుల ప్రతినిధి చిర్రా ప్రకాశం మాట్లాడుతూ, ఆదిరెడ్డి కుటుంబం క్రైస్తవులకు అండగా నిలబడుతోందన్నారు. క్రిస్మస్ వేడుకలతో ఆత్మీయ విందు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మరుకుర్తి రవియాదవ్, చాపల చిన్నరాజు, సాల్మన్ రాజు, సుధాకర్, విల్సన్, సుందర్రావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 17 మంది అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో 17 మందిని అరెస్టు చేసినట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. గండేపల్లిలో 13 మందిని ఎస్ఐ శివ నాగబాబు, జగ్గంపేటలో నలుగురిని ఎస్సై రఘునాధరావు అరెస్టు చేశారు. వీరిని బుధవారం కోర్టులో హాజరుపరచగా 11 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా, ఆరుగురికి మూడు రోజులు పాటు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# 27 మందికి రూ.17.78 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** స్థానిక రావులమ్మనగర్ లోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా బుధవారం నియోజవర్గంలోని 27 మందికి రూ. 17.78లక్షలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందరేగా నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే అనేక దఫాలుగా కోట్లాది రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. మరికొన్ని చెక్కులు మంజూరు అయినట్లు సీఎం కార్యాలయం నుంచి సందేశం వచ్చిందని త్వరలోనే వాటిని సైతం పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన అభిమానంతో పంపిన దరఖాస్తులన్నీ ఆమోదిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్ ఫండ్ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తోట గాంధీ, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పాఠంశెట్టి రవి, కుంచె తాతాజీ, జ్యోతుల రాంబాబు, ఎస్ బాబు, రాయి సాయి, నలమహారాజు, బు సాల విషు?, బాలనాగు, కురుకూరి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76 వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్10:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, అడ్డతీగల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రంపచోడవరం ఇంచార్జ్ డాక్టర్ కోదండ వాసవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల మండల న్యాయ సేవాధికర కమిటీ కూడా పాల్గొని, న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. అడ్వకేట్ కె. ఎన్.వి రమణ మూర్తి మాట్లాడుతూ, చట్టం పట్ల విద్యార్థులు మంచి అవగాహన కలిగి ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టే వారిపై ఎలాంటి శిక్షలు ఉంటాయనేవి సవివరంగా వివరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.వి మోహన మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతటి చక్కటిదో వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించగలిగితే ఎటువంటి సమస్యను అయినా రాకుండా ఎదుర్కోవచ్చు అని, ప్రతి విద్యార్థి కూడా జ్ఞానమైన విద్యని అభ్యసిస్తే,ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని డాక్టర్ మోహన్ విద్యార్థులకు వివరించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థులకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ స్టేట్ ప్రెసిడెంట్లు జాలరి. వీరభద్రరావు, బాదా. మోహన్, తమదాల.క ృషా?రెడ్డి, డాక్టర్ అభినందన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా వారిని సంప్రదిస్తే వారికి న్యాయం చేసే దిశగా అండగా నిలబడతామని తెలిపారు . కళాశాల సిబ్బంది ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాస్, ఎకనామిక్స్ లెక్చరర్ నిస్సీ కుమార్, సివిక్స్ లెక్చరర్ పట్టాభి, బోటనీ లెక్చరర్ దుర్గా మహేశ్వరి, మ్యాథ్స్ లెక్చరర్ బాబూరావు తమ విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు. దీనిలో భాగంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు కళాశాల సిబ్బంది లో కొంతమందికి సత్కారాలు చేసి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల ప్రెసిడెంట్లు గిరిబాబు, ముసలయ్య, లింగారెడ్డి, స్వామిరెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-భారతీయ జనతా పార్టీ నాయకులు.



**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 10:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోనేడ ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు, అల్లు శివరామక ృష?, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.బుధవారం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో కోరమండల్ కంపెనీ లిమిటెడ్, డివిజనల్ ఆగ్రోనోమిస్ట్,మోహన్ కుమార్, సీనియర్ ఆగ్రోనోమిస్ట్,బి ప ృద్వి లాల్, మార్కెటింగ్ ఆఫీసర్,భాజీ, ఆగ్రోనోమిస్ట్ సచిన్ గోనేడ అభ్యుదయ కర్షక ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో,విజయవాడకు చెందిన సెంటర్ ఫర్ సైట్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
గోనేడ ఎంపిటిసి మెంబర్ బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామక ృష? , కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,కొండపల్లి వీర వెంకట సత్యనారాయణ, తామరడ ఎంపిటిసి మెంబర్ జనసేన నాయకులు గోకాడ దుర్గా నాగేంద్ర రాజా, సోమరాయణం పేట గ్రామ మాజీ సర్పంచి రాపేటి శ్రీనివాసరావు, ఆడారి శ్రీరామచంద్రమూర్తి, కంటా కాశీ విశ్వనాథం , కోనేటి శ్రీనివాసరావు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విజయవాడకు చెందిన సెంటర్ ఫర్ సైట్ కంటి ఆసుపత్రి వైద్యులు సుమారు 150 మంది పేదవారికి కంటి పరీక్షలు నిర్వహించి 2 లక్షల 60,000 వేల రూపాయలు విలువ చేసే కళ్ళజోళ్ళు బిజెపి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేసారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 10:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఇటీవల మరణించిన రెండు కుటుంబాలను జగ్గంపేటనియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం పరామర్శించారు. రామచంద్రపురం గ్రామం జనసైనికుడు తుమ్మలపల్లి రమేష్ అనుచరుడు రేవూరి శ్రీను నాన్నమ్మ రేవూరి పెంటమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు.బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.అదే గ్రామానికి చెందిన రేవూరి సూరుడు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.. పరామర్శించిన వారిలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, సంబరి శివ సంబరి చక్రధర్,మాదారపు వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ రేవూరి శ్రీను,మాజీ ఎంపీటీసీ పెంటపల్లి సత్యవతి, మాజీ ప్రెసిడెంట్ పొన్నగంటి అప్పయమ్మ, అదియ్య తదితరులు ఉన్నారు.



# బై ఫర్ కేషన్ పై గ్రామసభ



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 10 :** మండల బై ఫర్ కేషన్ పై బుధవారం బొడ్డ గండి పంచాయతీ డొంకరాయిలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

వై రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే అన్నారు. గుర్తేడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. బొడ్డగండి, కాని వాడ, ధారగడ్డ,గుర్తేడు, పాతకోట పంచాయతీలు గుర్తేడు మండలంలో ఉన్నాయన్నారు. పెరికివలస కేంద్రంగా 12 గ్రామాలతో ఒక పంచాయతీ ఏర్పడ నున్నదని తెలిపారు. అదేవిధంగా బొడ్డగండి పంచాయితీ డొంకరాయి గ్రామంలోబై పెర్ కేసన్ కోసం గ్రామసభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామ సభ లో మండల స్పెషల్ ఆఫీసర్ దేవానంద్, డిప్యూటీ ఎంపీడీవో ఆర్ఎస్ శ్రీనివాసరాజు, సర్పంచ్, ఎంపీటీసీ కరక వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు ప్రజలు గ్రామ సభకు హాజరైనగ్రామ సభకు హాజరైనారని తెలిపారు.

## వేంపాడులో పేకాట శిభిరంపైపోలీసుల దాడి

★ 10మంది పేకాట రాయుళ్ల అరెస్ట్



**ఏలూరు డిసెంబర్ 10 పెన్‌పవర్ :** పెదపాడు మండలం వేంపాడు గ్రామంలో పేకాట శిభిరంపైదాడి చేసి పేకాడుతున్న 10మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు. పేకాడుతున్నవారి నుండి రూ 17వేల 890,10 సెల్‌ఫోన్లు,8 మోటాకె వాహనాలు స్వాధీనం చేసుకుని వారిపై పెదపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్బంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపైచట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్న చరవాణి నెం.9440796637కు సమాచారాన్ని అందించిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపైకఠిన చర్యలు తీసుకుంటామని,సమాచారం అదించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు

## ఏలూరు పార్లమెంట్ పరిధిలో మరో నాలుగు ఆర్వోబీలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు డిసెంబర్ 10 పెన్ పవర్ :** ఏలూరు పార్లమెంటు పరిధి లో ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. కైకలూరు మండలం అటపాక - వరాహపట్నం, వదర్లపాడు - వరాహపట్నం పల్లెవాడ- రామవరం, ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయన్నారు.కేంద్ర మంత్రి కొక్కెరపాడు రైస్ మిల్లు వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్దా ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** వివిధ పాఠశాలల్లో భూసార పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.
కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపిక చేసిన స్కూల్స్, ఉన్నత పాఠశాలల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ),వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏలేశ్వరం గురుకుల పాఠశాల , లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ అధికారిణి పి. వి. కె. లక్ష్మి, సామర్లకోట ఎస్టిఎల్ లు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పంటలు దిగుబడులు బాగా రావాలంటే ఖచ్చితంగా భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషకాల ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆత్మ బి.టి.యం. నీలి బాబురావు సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్ యాప్ లో ఆన్లైన్ చేసే విధానమును విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, సైన్స్ టీచర్ , ఏ. ఈ. ఓ. సత్య , వి ఏ ఏ లు రాజ్ కుమార్ , దీప్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఈనెల 13న 4వ జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

మీడియా సమావేశం లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తునట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత తెలిపారు. ఆమెతో పాటు, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి లు జిల్లా జడ్జ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడ్డదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు, తదితర కేసులు పరిష్కరించు కోవచ్చున్నారు.హై కోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలనా కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చునన్నారు. ఎక్సైజ్ కేసులలో డ్యూటి పేయిడ్, నాన్ డ్యూటి పేయిడ్ కేసుల ను రాజీ చేసుకోవచ్చున న్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు 18,035 కేసులను రాజీ చేయడానికి గుర్తించా మన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవా లన్నారు.జాతీయ న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించడం, ప్రజలకు తక్కువ ఖర్చుతో న్యాయం అందించడం, రాజీ ద్వారా చట్టపరమైన వివాదాలను ముగించేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తోందన్నారు. రాజీపడ్డ కేసులకు కోర్టు ఫీజు రీఫండ్ లభించడం, తీర్పులు తుది తీర్పులుగా పరిగణించబడడం వల్ల ప్రజలు పెద్ద ఎత్తున ప్రయోజనం పొందుతున్నారు. ఈ సంవత్సరం లో జరిగిన గత 3 జాతీయ లోక్ అదాలత్ లో 756 సివిల్ కేసులు, 547 యాక్సిడెంట్ కేసులు, 15431 రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, 518 ప్రీ-లిటిగేషన్ కేసులు, మొత్తం 17073 కేసులు పరిష్కరించామన్నారు. పరిష్కరించిన మొత్తం సొమ్ము వంద కోట్ల తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల నాలుగు రూపాయిలు ఇప్పించినట్లు ఆమె తెలిపారు.
2024 లో జరిగిన 4 జాతీయ లోక్ అదాలత్ లలో 2131 సివిల్ కేసులు, 7796 రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, 696 ప్రీ - లిటిగేషన్ కేసులు, మొత్తం 10623 కేసులు పరిష్కరించి నట్లు తెలిపారు. ఈ కేసుల్లో మొత్తం సొమ్ము నూట అరవై రెండు కోట్ల ముపై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల తొంబై రూపాయిలన్నారు. డిసెంబర్ 13 వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ కు 46 బెంచులు ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. హై కోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలనా కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చునన్నారు. ఎక్సైజ్ కేసులలో డ్యూటి పేయిడ్, నాన్ డ్యూటి పేయిడ్ కేసుల ను రాజీ చేసుకోవచ్చున న్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు 18,035 కేసులను రాజీ చేయడానికి గుర్తించామన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోందన్నారు.

# కోనసీమ తిరుమల క్షేత్రంలో వైభవమైన పూజలు - భక్తుల విరాళంతో నిత్య అన్నదానానికి బలం

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 10:** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తిరుమల క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నలుమూలలనుంచి భక్తులు తరలి వస్తున్నారు. స్వామివారి తీర్థ దర్శనం కోసం ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. ప్రత్యేక పూజలు, అర్చనలు ఎంతో శ్రద్ధాభక్తులతో నిర్వహించడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బుధవారం స్వామి సన్నిధిలో ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతుల్లో విశిష్ట పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు దైవానుగ్రహాన్ని పొందినట్లు తెలిపారు.ఇదే సందర్భంలో, ఆలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కోసం భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. హైదరాబాద్ బోరంపేటకు చెందిన కిలారు సోమశేఖర్, దివ్య తేజ వారి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో1,11,111/- విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ నిధులు అన్నదాన కార్యక్రమం మరింత విస్తరించడానికి వినియోగించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. విరాళం అందించిన కుటుంబాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి శతకం బహుకరించి ప్రత్యేక సత్కారం అందించారు. భక్తి పరమాత్మ సాధనలో దాతృత్వం గొప్పది అని అర్చకులు పేర్కొన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com